


యన్.వి. వివేకానంద

తన చేతి చమురు లేకుండా... ఇతరుల పెట్టుబడి మీద ఆడిగెల్చిన పర్సంటేజ్ తాలూకు డ్బే బోలెడు సంపాదించాడు.

మాధవరావ్‌ది పెట్టుబడి లేని వ్యాపారం! అతనితో 'కార్డ్స్' ఆడాలంటే చాలామందికి భయం.

ఏ పుట్టలో ఏ పాముంటుందో?.. ఎవరితెలివి ఎటువంటితో... ఎవరు అదృష్టవంతులవుతారో.. ముందుగా అంచనా వేయలేం!

'షో' చెప్పి పదమూడుముక్కలూ వెల్లకిలా పరిచి చూపాడు మాధవరావ్.

అలాంటి ఇలాంటి 'షో' కాదు.. 'డీప్‌షో' చూపటంలో అందెవేసిన చేయి మాధవరావ్‌ది!

మిగతావారి ముఖాన నెత్తురు చక్కకరువైంది. అందరూ కౌంట్లిచ్చారు.

మాధవరావ్ డైలీక్లబ్ కెడతాడు. సరిగ్గా మూడు రేండ్లు ఆడతాడు. ప్రతిగేము గెలుస్తాడు. టైమ్ అవగానే కౌంటర్లో టోకెన్లు ఇచ్చేసి డబ్బు పుచ్చుకుని కరెన్సీ లక్కించుకుంటూ హేపీగా ఇల్లుచేరుకుంటాడు.


పేకాటలో మాధవరావ్‌ది లక్కీ హేండ్! కొందరు మిత్రులు ఆడిపెట్టినందుకు పర్సంటేజీ మాధవరావ్‌కి ఇచ్చి ఆడించుకుంటూంటారు.

అతను ఆఫీసు ఎగ్గొట్టి క్లబ్‌లో పేకాడుతున్నాడని తెలిసినా పై అధికారులెవరూ ఏమీ అనరుసరికదా... అతగాడి గురించి పట్టించుకోరు.

సీట్లో ఉన్న రెండు మూడు గంటలూ ఫుల్‌వర్కర్! ఎంత పనైనా అవలీలగా చేసిపారేస్తాడు. అతనిసీట్లో పెండింగ్ వర్క్ అనేదే వుండదు.

మాధవరావ్ సీట్లో అసలు పనే వుండదు. వున్నట్టు.. చేసినట్టు నటిస్తాడు! అతగాడిది అంతా 'షో' బిజినెస్! పైవారిని కాకాపట్టి... కళ్లల్లో కారంకొట్టి.. మస్కాకొట్టి పబ్బం గడుపుకునే గడుసుపిండం అనే క్రిటిసిజం ఆఫీసులోలేకపోలేదు.

ఎవరేమనుకున్నా మాధవరావ్ డోన్ట్‌కేర్ మాస్టర్! ఎవరికీ లొంగడు.. తలవంచడు!. కొన్కిస్కాగొట్టంగాళ్లులన్నెనుకుంటే ఏం?.. అనుకుంటాడేగాని వారి కామెంట్స్‌ని లోపెట్టడు.




మాధవరావ్ 'షో' మాస్టర్‌కాదనే నిజం అధికార వర్గానికి తెలుసు. అందుకే అనఫీషియల్‌గా మాధవరావ్‌కి ఫుల్‌ఫ్రీడమ్ ఇచ్చేశారు.

చేసేది కొద్ది పనే అయినా.. తెగకష్టపడిపోతున్నట్టు ఆపసోపాలు పడుతున్నట్టు కొలీగ్స్ నటించటం మాధవరావ్‌కి గిట్టని విషయం!

'చాయ్' కని..'పాన్'కనీ గంటకు పాతికసార్లు సీటు వదిలి పచార్లు చేసే వారంటే మాధవరావ్‌కి ఒళ్లుమంట.

తాను ఆఫీసరై వుంటే అలాంటి పోరంబోకు గాళ్లను సస్పెండ్ చేసి వుండేవాడు. పై వాళ్ల మంచితనాన్ని మిస్‌యూజ్ చేసుకుంటూ 'నెల జీతం కోసం బతికేస్తున్నారు ఇడియట్స్' అనుకుంటాడు.

ఇష్టం వున్నా లేకపోయినా అందరితోనూ నవ్వుతూ చలాకీగ మాట్లాడుతూ క్లోజ్‌గా మాధవరావ్ మూవ్ అవటం మూలాన అతను అజాత శత్రువే!



* * * *

'షో' మాస్టర్లు అన్ని రంగాలలో నూతారస పడుతుంటారు. ఎన్నికల సమయాల్లో.. వ్యాపార ప్రచారాలకు 'రోడ్‌షో'ల ప్రాముఖ్యత ఎక్కువ!

అసలీ షోలనేవే పెద్దమాయ! ఇదొక రకమైన హిప్నటిజ!

షోరూములు.. షోకేసులు.. ఫస్ట్ షో..సెకండ్‌షో.. మిడ్‌నైట్ షో.. ఇలా అనేకం!

రాజకీయ నాయకులు తామేదో ప్రజలను ఉద్ధరిస్తున్నట్టు 'షో' చేస్తుంటారు! అది నమ్మే పిచ్చిజనం చంకలు గుద్దుకుని... పళ్లికిలిస్తూ.. మురిసిపోయి కంగుతింటూంటారు.

మన సొసైటీలో 'షో' చెయ్యని వ్యక్తి అంటూ వుండడు. అది గిట్టదు మాధవరావ్‌కి. రోజంతా ఒకే ఒక్కఫైలు చంకలో పెట్టుకుని ఏదో కష్టపడుతున్న వాడిలా షో చేస్తూ వాడి దగ్గరకు వీడి వద్దకూ తిరుగుతూ కాలక్షేపం చేసేవారంటే మాధవరావ్‌కి వళ్లుమంట! చాలా మంది అఫీషియల్స్‌కు ఇదొకరకమైన హాబీ! ఇదొక రకమైన వ్యాధి. గజ్జి, తామర వంటిది. ఒకరి నుండి మరొకరికి సంక్రమించే దుర్గుణ ముందీ 'షో' లో!

మాధవరావ్ తండ్రి కటికదరిద్రంలో పుట్టినవాడు. చదువులేదు. కష్టించి పనీ చేయలేడు.

సంసారాన్నెలా పోషించాలని తీవ్రంగా ఆలోచించి బంధువొకాయన దగ్గర ఓ వెయ్యి రూపాయలు వడ్డీకి అప్పుతీసుకుని.. ఇంటి ముందు పంచలో పొయ్యి పెట్టి.. ఇడ్లీ దోసె వంటివి చేసి ఇరుగు పొరుగుకి అమ్మిడబ్బు చేసుకోసాగేడు.

సాయంత్రం వేళలో వడలు.. మిర్చి బజ్జీలు.. పకోడి వంటివి కూడా చేస్తూ కొద్ది కొద్దిగ వ్యారాన్ని చిన్న సైజు టిఫిన్ సెంటర్ గమార్చ గలిగేడు.

క్రమేపీ వ్యాపారం వృద్ధి చెందుతూ రావటం గోపయ్య తన అదృష్టంగా భావించాడు.

రోజులు గడుస్తున్న కొద్దీ.. వ్యాపారం పెరిగి ఆదాయం సంవృద్ధి వుంటోంది. పెంకుటిల్లు ఖాళీ చేసి అదే వీధిలో డాబా ఇంట్లోకి కుటుంబాన్ని మార్చాడు.

రుబ్బురోలు స్థానంలో గ్రైండర్ వచ్చింది. కస్టమర్లకోసం కొయ్య బెంచీలు చేయించి ఏర్పాటు చేశాడు. అద్దె పెంచినా అచ్చొచ్చిన పెంకుటింటిని వదలకుండా.. టిఫిన్ సెంటర్‌ను.. హోటలుగా మార్చాడు.

గోపయ్య చేతిలో ఏం మహత్యం వుందోగానీ.. అతని హోటల్లో ఒకసారి ఏ పదార్థాన్ని అయినా రుచి చూస్తే మళ్లీ మళ్లీ అక్కడే తినాలనిప్పిస్తుంది.

ఇంటిముందు ఎప్పుడూ సందడే! వచ్చితిని పోయే జనసందోహంతో కిటకిటలాడుతూంటుంది. సైకిళ్లు.. టు వీలర్లు.. కార్ల రద్దీతో ఆ వీధి నిత్యమూ బిజీయే!

కూర్చుందుకు సీటు దొరక్కపోయినా..నిలబడి తినటానికైనా చాలా మంది వెనకాడరు.

గోపయ్యకు కలిగిన ఒక్కనొక్క కొడుకు తనలా వుండకూడదని.. మాధవరావ్‌ని చిన్ననాటి నుండి హోటలు పనులు పురమా ఇంచకుండా దూరంగా వుంచసాగేడు.

మాధవరావ్ చదువులో అమితమైన శ్రద్ధ చూపుతూ.. కష్టపడి చదువుతూ..ఫస్ట్ మార్కులతో పాసవుతూ పి.జి. చేశాడు.

తన చదువుకు తగిన జాబ్ రానందుకు వర్రీ అవలేదు.. చివరికి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాన్నే కౌగలించుకుని తృప్తిపడ్డాడు.

ఉద్యోగం. చిన్నదే అయినా ప్రభుత్వ ఆఫీసులో కాబట్టి ఠంచన్‌గ నెలనెలా ఫస్ట్‌కి జీతం వస్తూండటంతో మనిషి స్థిమితపడ్డాడు.

కొడుకు ఉద్యోగంలో చేరటంతో గోపయ్య హోటల్ బిజినెస్ మానేశాడు. దానికితోడు భార్య చనిపోవటంతో ఇక వ్యాపారం చేయమనస్కరించలేదు.

తండ్రి హోటల్ వ్యాపారంలో సంపాదించినదంతా ఇంటి ఖర్చుకు.. తల్లి ఆస్పత్రి ఖర్చుకు తన చదువుకే సరిపోయింది.

మాధవరావ్‌కు పెళ్లి అయిన అయిదేళ్లకు తండ్రి కేన్సర్ వ్యాధితో కన్ను మూశాడు.

* * * *

ఆఫీసుకు కొత్త బాస్ వచ్చాడు. బాస్ రాక మాధవరావ్‌కి శాపమైంది.

ఆఫీసరు చండశాసనుడు కావటంతో ఆఫీసంతా హడలిచస్తున్నారు. కూర్చోనివ్వడు. నిల్చోనివ్వడు. ఊపిరి సలపనివ్వటం లేదు.

పనివున్నా లేకపోయినా పని ఘడియల్లో చచ్చినట్టు సీట్లో వుండవలసిందే! లేటుగా రావటానికి వీల్లేదు. ఎర్లీ పర్మిషన్లు బంద్ అయినందుకు.

అంతా మిలట్రీ రూల్స్! సబార్డినేట్స్‌ను కొరికినమిలేసేలా మాట్లాడతాడు. డిలే టాలరేట్ చేయడు.

అదేమని ఎవరైనా నోరు తెరిస్తే ఇన్సుబార్డి నేషన్ కింద సస్పెండ్ చేస్తానంటూ బెదిరింపు!

ఆఫీసులో ఎవరికీ సుఖంలేకుండా పోయింది.

బాస్ మింగుడుగాడనే విషయం నెల రోజులు తిరిగే సరికి ఆఫీసులో అందరికీ తెల్సిపోయింది. తన బలహీనతను కప్పి పుచ్చుకోవటానికే సబార్డినేట్స్ అందరి మీద విరుకుపడుతున్నాడనే విషయం స్టాఫ్ సూపర్ వైజర్స్ గ్రహించగలిగేరు.

బాస్‌కి పొలిటికల్ బేగ్రౌండ్ వుండటం వలననే ఎడ్మినిస్ట్రేషన్ అతని ఇష్టాను సారంగా సాగుతోందనే నిజం తేటతెల్లమైంది.

'ఏమోయ్ మాధవరావ్! నువ్వసలు సీట్లోనే అగుపించవట.. పట్టుమని పదినిముషాలైనా పని చెయ్యవట.. నీమీద కంప్లైంట్లు వస్తున్నాయ్. నీ తరహా మార్చుకోక పోతే నల్లిని నలిపినట్టు నలిపేస్తాను. నా చేతుల్లో మటాషైపోతావ్! 'చాలారూడ్‌గ మాట్లాడి నందుకు బాసుగాడి మీదపడి పీక పిసికేద్దామన్నంత కోపం వచ్చింది.

ఎమోషన్ చంపుకుని సైలెంట్లై నాకు మాధవరావ్.

'నువ్వు కార్డు ఆడటంలో ఎక్స్‌పర్ట్వటగా?! క్లబ్‌లో మెంబరువు కూడానట! పేడిపైగా విన్నింగ్ హేండట! ఎంత సంపాదించావేంటి పేకాటలో?.. పేకాటేనా ఇతర అవలక్షణాలు కూడా వున్నాయట? ఐసీన్.. డ్రింకింగు..వుమనైజింగు... లంచాలుగుంజింగు..' చెప్తూనే పెద్దపెట్టున నవ్వాడు బాస్.

'ఏమిటా లుక్కు? నా పవర్ నీకు తెలీదు. నేను నీకు మల్లే'షో' మాస్టర్ని కాదు. క్రియాశీలుడిని! కారణం చెప్పకుండానే.. నిన్ను పీకి పారేయగలను! అప్పుడు నీమకాం శాశ్వతంగా క్లబ్‌లోనే! అప్పుడు రాత్రింబవళ్లు..నిద్రాహారాలు లేకుండా.. జీవితాంతం కార్డ్స్ ఆడుకోవచ్చు.
బాస్ హేళన మాటలు.. వెటకారం.. మాధవరావ్‌ని మరింత 'హర్ట్'చేసినయ్.
ఛీ! దుర్మార్గుడా!..నువ్వు చేస్తున్న తప్పుడు పన్లు ఎవరికి తెలియదని ..అందామనుకున్న మాధవరావ్ నోరు పెగల్లేదు.

మాధవరావ్‌కి వళ్లు మండింది. పైకి' చప్పుడు విన్పించకుండా పళ్లునూరాడు. పర్సనల్ విషయాలలో వీడి బోడి జోక్యం దేనికట?.. మనసులోనే బూతులు తిట్టాడు బాసుని!

'ఏమిటా లుక్కు? నా పవర్ నీకు తెలీదు. నేను నీకు మల్లే'షో' మాస్టర్ని కాదు. క్రియాశీలుడిని! కారణం చెప్పకుండానే.. నిన్ను పీకి పారేయగలను! అప్పుడు నీమకాం శాశ్వతంగా క్లబ్‌లోనే! అప్పుడు రాత్రింబవళ్లు..నిద్రాహారాలు లేకుండా.. జీవితాంతం కార్డ్స్ ఆడుకోవచ్చు.

బాస్ హేళన మాటలు.. వెటకారం.. మాధవరావ్‌ని మరింత 'హర్ట్'చేసినయ్.

ఛీ! దుర్మార్గుడా!..నువ్వు చేస్తున్న తప్పుడు పన్లు ఎవరికి తెలియదని ..అందామనుకున్న మాధవరావ్ నోరు పెగల్లేదు.

నువ్వు బాసైపోయావురొరేయ్. లేకుంటే నీ పీకనొక్కేసి...సీలింగ్ ఫానుకు వేలాడదీసేవాడిని! బాసువు కాబట్టి బతికి పోయావ్.

'ఏంటీ? సస్పెండ్ చేస్తావా? ఉద్యోగంలోంచి పీకేస్తావా?—నీ గురించి అంతా తెలుసురొరేయ్! పుండాకోర్‌రాస్కెల్ పొలిటికల్ లెవల్లో పలుకుబడి వుందనేసి మిడిసిపడుతున్నావురొరేయ్. నోరుందిగదాని పారేసుకోకు! పేకాటలో ఒక్క రోజు గెలిచేడబ్బంత వుండదు నీ శాలరీ!—ఈ బోడి ఉద్యోగం కాక పోతేనేంరా...హాయిగా పేకాట పరులకోసం ఆడిపర్సంటేజీతో హాయిగా బతికేస్తాను.

అదీకాకుంటే..మా డాడీలాగ టిఫిన్ సెంటర్ ఓపెన్‌చేస్తాను. నాకేంరా...ఏ పని చేసైనా హాయిగా బతికేయగలను. ఉద్యోగం పోతే నీ లాంటివాడు బతకడు—అయినా నా వుసురుపోసుకున్న నువ్వు బాగుపడవ్‌రొరే! ఏదో ఒకనాడు నువ్ ఏ.సి.బి.వారి కబంధహస్తాలకు చచిక్కకపోవు. కోట్లుమింగుతున్న నువ్వుపట్టుబడకాపోవు.—ఆరోజు ఎంతో దూరంలో లేదు.

ఎన్నికలు దగ్గర్లో కొచ్చినయ్. ఈసారి పవర్లోకి ఎవరొస్తారో గాని...ముందుగా మీ ఇంటిమీదే రైడింగ్ చేయిస్తారు. నువ్వు తిన టంలో తిమింగలానివి కదా?! పట్టుపడ్డరోజున నీ బతుకు బజారుపాలే...బీకేర్‌ఫుల్...' అమాంతం బాస్‌మీదికి లంఘించి ఆ చెంప ఈ చెంప వాయించి...వుద్వేగంతో బాస్ ఛాంబర్లోంచి బైటి కొచ్చి తన సీట్లో కూర్చుండిపోయాడు మాధవరావ్.

తనను హేండిల్ చేసిన విషయం మూడో కంటికి తెలవకపోవటంతో...సాక్ష్యాధారాలు కరువై...మాధవరావ్‌ని మరో వూరికి బదిలీ చేసి అతనిపై కక్ష తీర్చుకున్నాడు బాస్ మహాశయుడు ఆ విధంగా.

ఇది జరిగిన ఆర్నెల్లకు... ఏ.సి.బి.కి చిక్కిన ఆనందరావు! కోట్ల విలువచేసే ఆస్తి...ప్లాట్స్...ఫాట్లు...బంగారం...వెండి... నగదు...స్వాధీనం...న్యూస్ పేపర్లో చూచిన ఏవక్కరూ అయ్యో పాపం అన్లేదు. వారిలో మాధవరావూ వున్నాడు!!